క్లుప్తంగా

గణనాథుడికి ప్రత్యేక పూజలు



సన్మానిస్తున్న యాదవసంఘం నాయకులు

ధర్మారం: మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కొలువుతీరిన గణనాథుడిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రాను విప్ ప్రారంభించి ఎంపికైన విజేతలకు బహుమతి అందజేశారు. లక్ష్మణ్‌కుమార్‌ను యాదవసంఘం నాయకులు సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, బ్లాక్‌టూ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీస్కూల్ ఆకస్మిక సందర్శన



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పనివేళల్లో సెల్‌ఫోన్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, హెచ్‌ఎం ఉన్నారు.

రూ.1.50లక్షలు పలికిన గణపతి లడ్డు



గోదావరిఖనిటౌన్: గోదావరిఖని లక్ష్మీనగర్ బోళ్ల బజార్‌లోని వినాయక మండపంలో శ్రీలక్ష్మీనగర్ మిత్రమండలి ఏర్పాటు చేసిన గణపతి లడ్డూకు సోమవారం రాత్రి నిర్వహించిన వేలంలో రూ.1.50లక్షలు పలికింది. ఐర్లాండ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వ్యాపారవేత్త అయిన యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కొక్కుల బలరాం లడ్డూ దక్కించుకున్నాడు.

మృతుడి కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న కాలనీవాసులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీలంక షిర్కె ఏరియాలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బియ్యాల చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ బుర్ర ముత్యాలగౌడ్, కాలనీవాసులు కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేశారు. రామిడి శ్రీనివాస్ రెడ్డి, ఉజ్జల శ్రీనివాస్, కోమల్‌రెడ్డి, ఎండీ తాజ్, ప్రభాకర్, శంకర్, కుమారస్వామి, సారయ్య, మొగిలి పాల్గొన్నారు.

అనవసర విమర్శలు మానుకోవాలి

గోదావరిఖని: అనవసర విమర్శలు మానకుంటే కార్మికులే హెచ్‌ఎంఎస్ నేత రియాజ్‌అహ్మద్‌కు తగిన బుద్ధి చెప్తారని ఏఐటీయూసీ కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి వైవీరావు, కేంద్ర కార్యదర్శి కె.స్వామి హితవు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్‌లో నిర్వహించే స్ట్రక్చరల్ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. సంస్థవ్యాప్తంగా ఉన్న ఈపీ ఆపరేటర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వరద బాధితులకు సాయం విషయంలో కార్మికులకు విషయం చెప్పి రికవరీ చేయాలని తాము యాజమాన్యానికి సూచించామన్నారు. గతంలో ఎన్నోసార్లు వరద బాధితులకు సహాయం చేసిన చరిత్ర సింగరేణి కార్మికులకు ఉందని, దీనిపై రియాజ్ రాజకీయం చేస్తూ కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, జూపాక రాంచందర్, ఎస్.వెంకట్‌రెడ్డి, ఎంఏ గౌస్, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, ఎజ్జ రాజయ్య, రాజమొగిలి, శ్రీనివాస్, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

రామగుండం అభివృద్ధి లక్ష్యం

• ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ: రామగుండం నగరాన్ని ఉత్తర తెలంగాణలోని ఇతర పెద్ద నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ పతాకం ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా పారిశ్రామిక, వ్యాపార, విద్య, వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మూతపడిన జెన్‌కో విద్యుత్ సంస్థను అప్‌గ్రేడ్ చేయించి సుమారు రూ.8వేల కోట్ల వ్యయంతో 800 మెగావాట్ల ప్రాజెక్ట్‌ను మంజూరు చేయించుకోవడంలో రామగుండం నియోజకవర్గం రాష్ట్రానికి తలమానికంగా నిలిచిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే సుమారు రూ.250 కోట్లతో రామగుండం నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని మరో రూ.100 కోట్లతో వివిధ రకాల పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నగరపాలక కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్‌కుమార్, ముస్తఫా, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, అడ్డాల రామస్వామి, నగరపాలక సంస్థ ఈఈ రామన్, ఎగ్జామినర్ వేణుమాధవ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మంథని: జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ రమ



కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



కమాన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



ధర్మారం: మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లానాయక్



జూలపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో..



రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో..

ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవాన్ని జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం, సింగిల్‌విండో కార్యాలయాల్లో వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయజెండా ఆవిష్కరించారు. – సాక్షి నెట్‌వర్క్

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



గోదావరిఖని: పాలాభిషేకం చేస్తున్న చందర్



పెద్దపల్లిరూరల్: మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

గోదావరిఖని/కమాన్‌పూర్/పెద్దపల్లిరూరల్/జూలపల్లి/ఓదెల/ధర్మారం/మంథని: తెలంగాణ విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. పలువురు మాట్లాడుతూ తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అని, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు.



మంథని: పాలాభిషేకంలో బీఆర్‌ఎస్ నాయకులు



జ్యోతినగర్: పతాకం ఆవిష్కరించిన బీఎంఎస్ నాయకులు



ఓదెలలో..

విశ్వకర్మ జయంతి

గోదావరిఖని/జ్యోతినగర్/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ముత్తారం/యైటింక్లయిన్‌కాలనీ/ఓదెల/గోదావరిఖనిటౌన్/సుల్తానాబాద్/ఎలిగేడు: జిల్లావ్యాప్తంగా శ్రీశ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు.

శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా ప్రజాపాలనలో జెండా ఎగురవేయడానికి వెళ్తున్న ప్రకాశ్‌ను రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి జిట్టవేన ప్రశాంత్ స్థానిక ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లెబోయిన అశోక్‌ముదిరాజ్, బల్ల సత్తయ్యముదిరాజ్, గొలుసు జ్యోతి, చిట్టవేని వేణు, తిప్పరవేని స్వరూప, గొలుసు నాగరాజు, గొలుసు సుమంత్, నేదునూరి వెంకటరమణ, స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులకు సంబంధించిన పలు సమస్యలను ఆయనకు విన్నవించారు.

సదస్సు జయప్రదం చేయండి

రామగుండం: హైదరాబాద్‌లో ఈనెల 22న జరిగే రైల్వే కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి కోరారు. మంగళవారం రైల్వే ఓవర్ హాలింగ్ షెడ్ (ఆర్‌ఓహెచ్)లో సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దక్షిణ మధ్య రైల్వేలో అన్ని విభాగాల్లో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలు, బోనస్ చెల్లింపులు, కార్మిక చట్టాల అమలు, ఉద్యోగ భద్రత తదితర అంశాలు సదస్సులో చర్చకు వస్తాయన్నారు. సీఐటీయూ ప్రతినిధులు భిక్షపతి, శివనాయక్, ఇఫ్తెకార్, బాలు నాయక్, రాజేశ్వర్, అఫ్జల్, సాయిచంద్ర, కుమార్, రాధ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుగైన పాలన

కమాన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మెరుగైన ప్రజాపాలన అందుతోందని పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి, మల్యాల రాంచంద్రం గౌడ్, నాయకులు గాండ్ల మోహన్, బాద్రపు శంకర్, రవి, పిడుగు శంకర్, చొప్పరి శేఖర్, కమ్మగోని మల్లయ్య ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● నలుగురిపై కేసు నమోదు

ముత్తారం: మండలంలోని కేశనపల్లిలో వినాయక నిమజ్జనంలో అనుచితంగా ప్రవర్తించిన నలుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. నూనె కుమార్, తాత బాలు, శ్రీనివాస్, దొడ్డ రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

● కోటి దీపోత్సవం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నీరుకుల్ల మానేటి రంగనాయకస్వామి ఆలయంలో పద్మనాయకస్వామి వ్రతంతో పాటు కోటి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు.

● గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి

ముత్తారం: గ్రామాల్లో ప్రతీఒక్కరు స్వచ్ఛత పాటించాలని ఎంపీడీవో సురేశ్ కోరారు. మంగళవారం ముత్తారం, ఓడెడ్ గ్రామాల్లో ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. రెండు గ్రామాల జెడ్పీ పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఓడెడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

● నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మారం: మండలంలోని నందిమేడారం గ్రామానికి చెందిన నిరుపేద గోనె మల్లేశం కుటుంబానికి మంగళవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి ఆధ్వర్యంలో బియ్యం, నగదు అందించారు. ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల మల్లేశం ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ సభ్యులకు రూ.18వేలు అందించారు. క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ సభ్యులు ముజాహిద్, రవి, డాక్టర్ మునీందర్, చంద్రకాంత్‌రెడ్డి, దేవయ్య, చంద్రయ్య, ఇప్ప మల్లేశం పాల్గొన్నారు.

● స్వచ్ఛతాహీ సేవాపై మానవహారం

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అలీం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవాపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. రాయదండి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించి గ్రామస్తులతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కార్యదర్శులు, గ్రామస్థాయి అధికారులు, మహిళా స్వశక్తి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

● అర్హులైన పేదలకు ఇళ్లస్థలం ఇవ్వాలి

యైటింక్లయిన్‌కాలనీ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ కత్తుల కొమురయ్య భవనంలో సభ నిర్వహించారు. ఈ సభలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కమాన్‌పూర్ మండలం కార్యదర్శి రాజారత్నం పాల్గొని మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు భూములు, ఇళ్లను, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

● డబుల్‌రోడ్డు పనులు ప్రారంభించాలి

జూలపల్లి: మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు మంజూరైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు స్వర్ణకు వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా నాయకుడు జ్యోతిబసు, నాయకులు ఉన్నారు.

● ఎల్‌వోసీ చెక్కు అందజేత

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గుండేటి శ్యామలకు వైద్యఖర్చుల నిమిత్తం మంగళవారం రూ.1.50లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కు అందజేశారు. శ్యామల హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబును కలిసి సహాయం కోరగా మంత్రి ప్రభుత్వం నుంచి ఎల్‌వోసీ చెక్కు మంజూరు చేయించారు.

● బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

జూలపల్లి: మండల కేంద్రలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.

గోదావరిఖని: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం నిర్వహించారు.

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో విమోచన దినోత్సవం నిర్వహించారు.

● అంగన్‌వాడీల్లో పోషణ వారోత్సవాలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో మంగళవారం మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వారోత్సవాలు నిర్వహించారు. అంతర్గాం తహసీల్దార్ ఉయ్యాల రమేశ్‌తో కలిసి అంగన్‌వాడీ టీచర్లు మొక్కలు నాటారు.

● ప్లాంట్‌హెడ్‌కు కృతజ్ఞతలు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కంపెనీ ప్లాంట్‌హెడ్ శ్రీనివాసరెడ్డిని బుధవారం పాలకుర్తి గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకుర్తి గ్రామానికి చెందిన పశువులు మేతకు వెళ్లే దారిని కంపెనీ అధికారులు మూసివేయడంతో కొన్నిరోజులుగా పశువులు మేతకు వెళ్లకుండా ఇంటివద్దనే ఉంటున్నాయి. సమస్య గురించి గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సూచన మేరకు కంపెనీ అధికారులు పశువులు వెళ్లేందుకు నూతనంగా దారిని చదును చేయించారు. నాయకులు తలారి శంకర్, మాదాసు సతీశ్, శిలగాని రాజేశం, వైద భూమయ్య ప్లాంట్‌హెడ్ శ్రీనివాసరెడ్డిని కంపెనీలోని ఆయన చాంబర్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేట మీదుగా ముత్తారం వెళ్లే రోడ్డు మలుపులతో కూడి ఉంది. ఈమార్గంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువ ఎల్–1 మూలమలుపులో ఉండడం.. ఆ కాలువకు సైడ్‌వాల్ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. కొన్నిరోజుల క్రితం ఈమార్గంలో ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పడంతో పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టి కాలువలో పడింది. కాలువకు ఇరువైపులా చెట్లపొదలు కమ్ముకుని ఉండడంతో అది శ్రీరాంసాగర్ కాలువ అన్న సంగతి తెలియడం లేదు. పైగా కాలువకు ఇరువైపులా సైడ్ వాల్స్ లేకపోవడంతో అదుపు తప్పితే కాలువలో పడే అవకాశం ఉంది. కాలువకు ఇరువైపులా సైడ్‌వాల్స్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి



మాట్లాడుతున్న జీఎం సూర్యనారాయణరాజు

రామగిరి: ఉపరితల గనుల్లో యంత్రాలను ఉపయోగించి నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని ఉపరితల గనుల జీఎం డీ.వీ.ఎస్.సూర్యనారాయణ రాజు తెలిపారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జీఎం ఎస్.సుధాకర్‌రావు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపరితల గనుల్లో యంత్రాల వినియోగం, విడి భాగాలు, పరికరాలు మొదలగు విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసీపీ–2 గనిని సందర్శించారు. ప్రాజెక్టు అధికారి ఎస్.రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సీహెచ్‌పీ డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజనీర్లు ఉదయ్‌భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లాభాలు ప్రకటించి కార్మికుల వాటా తేల్చాలి

గోదావరిఖని: సింగరేణి సంస్థ 2023–24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలను ప్రకటించి, కార్మికుల వాటా తేల్చాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సంస్థ సీఅండ్‌ఎండీ ఎన్.బలరాంకు మంగళవారం ఆయన లేఖ రాశారు. వాటా చెల్లింపుపై తమ యూనియన్ నిరసన వ్యక్తం చేస్తోందన్నారు. వాస్తవ లాభాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యం మూలంగా కార్మికుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. సింగరేణి కార్మికులు తిరగబడి పోరుబాట ఎంచుకోకముందే యాజమాన్యం స్పందించాలని ఆయన కోరారు. సంస్థ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి కంకణ బద్ధులై బొగ్గు గని కార్మికులు పనిచేస్తున్న క్రమంలో కార్మికుల ఓపికను పరీక్షించకుండా ఈ నెలాఖరులోపు సాధించిన లాభాలు, కార్మికుల వాటాగా 35శాతం ప్రకటించాలన్నారు.

రాజకీయ జోక్యంతో మనుగడకే ప్రమాదం

సింగరేణిలో రాజకీయ జోక్యం మూలంగా సంస్థ మనుగడకే ప్రమాదకరమని మిర్యాల రాజిరెడ్డి అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం మూలంగా సంస్థ నిర్వీర్యంగా మారుతోందన్నారు. సంస్థ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయాలని కొందరు మంత్రులు సంస్థపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోని అధికారులపై బదిలీ వేటు వేస్తున్నారన్నారు. జీఎం స్థాయి అధికారులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్న కొందరు ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

స్వచ్ఛత క్యాంపెయిన్ ప్రారంభం



ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31 వరకు సింగరేణివ్యాప్తంగా నిర్వహించనున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్‌ను మంగళవారం ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, అధికారులు జనార్దన్‌రెడ్డి, బి.వి.సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, ఐలయ్య, షబ్బీరుద్దీన్ ఇతర విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అడిషనల్ సీఎంవోకు సన్మానం



సన్మానిస్తున్న మాల మహానాడు నాయకులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్‌రాజ్‌కుమార్ అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా జాతీయ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు మాతెం మధు, నాయకులు పిట్టల వెంకటి, కొండ కుమార్, రమేశ్, ఐలయ్య, దేవి లక్ష్మీనర్సయ్య, నంది నరేశ్ ఉన్నారు.

ఆర్జీ–1 ఏరియాలో క్రీడాపోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ ఆర్జీ–1 ఏరియాలో డబ్ల్యూపీఎస్ క్రీడాపోటీలను మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జీడీకే–11గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సీనియర్ పీవో సారంగపాణి, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

ముత్తారం: ముత్తారంలోని కాసర్లగడ్డలో శ్రీఅభయాంజనేయ దేవాలయంలో ఏటా నిర్వహించే వినాయక, దుర్గమాత ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన మండపం నిర్మాణానికి గ్రామానికి చెందిన రమేశ్ రూ.10వేలు విరాళంగా అందజేశారు. కాగా రమేశ్‌ను పలువురు అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా : 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : ప్రశాంత్ - 9652397696
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899